# పునరపి జననం

"వచ్చారా! సైకిలు వసారాలో పెట్టారా?"

"ఊఁ. అనుకోకుండానే ఆలస్యమయింది సుశీలా! బాబు పడుకున్నాడా?"

"ఇప్పుడే అన్నం పెట్టి పడుకోబెట్టాను. ఆసంచీ ఇలా యివ్వండి"

"ఈ పూట ఏం వండావు?"

"మామూలు పిండివంటలే! యీ వేళ విశేషమేమీ లేదుగా!"

నీరసంగా నవ్వాడు వెంకట్రావు.

సంచి తెరచి కూరలన్నీ బయట పెట్టింది సుశీల. "పొద్దుపోయింది. భోజనానికి లేవండి!"

"ఇంటి దగ్గరనుంచి ఏమైనా ఉత్తరాలు వచ్చాయా?"

"ఏమీ రాలేదు."

"మీ వదిన పురిటి కబురు ఏమీ తెలియలేదేం?"

"ఏమో! ఈ పాటికి తెలియాలి మరి! కాళ్లు కడుక్కోండి. అన్నం వడ్డిస్తున్నా."

"నాలుగు మెతుకులు కతికి లేచాడు వెంకట్రావు. సుశీల యిల్లు సర్దుకొని వచ్చింది. దీపం చిన్నగా వెలుగుతున్నది. బాబు మంచంమీద గాఢంగా నిద్రపోతున్నాడు. పాప ఊయల్లో పండుకొని ఉంది. దూరంగా కారు హారను తప్ప పరిసరమంతా నిశ్శబ్దంలో నిద్రిస్తున్నది.

తెల్లని చీరలో సుశీల వెన్నెల్లా వచ్చినది. అతని దగ్గరకువచ్చి పరిమళాన్ని వెదజల్లింది.

"ఏం సుశీలా! ఈ పువ్వు లెక్కడివి?"

"సాయంత్రం కాంతమ్మగారింటికి వెళ్లాను. వాళ్ళ దొడ్డినిండా మల్లె అంట్లు విరగబూస్తున్నై. వద్దంటున్నా ఆవిడ వడినిండా పోసింది."

"అవును. సొంతయిల్లు ఉంటే అంతే! అద్దెకొంపలో మనకెక్కడ ఉంటాయి? ప్రతిదానికీ డబ్బుపొయ్యాలి. ఎన్నాళ్ళు పోస్తాం? ఏమిటో! ఎదుగూ బొదుగూ లేని బ్రతుకులు మనవి. ఒక్క అణాపెట్టి పూలు కొనడానికికూడా అదృష్టంలేదు!"

"పోన్లెండి. ఏంచేస్తాం?"

"అదికాదు సుశీలా! సాయంత్రంవేళకు చక్కగా నీళ్లుపోసుకుని, తెల్లనిచీరకట్టుకొని, తలకునిండుగా పువ్వులు పెట్టుకోవాలని ఉండదూ నీకు?"

"ఉంటే?"

[illegible]

ఏ కాంతమ్మగారో దయతలచియిస్తే కద్దు, లేకపోతే లేదు. మనఅంతట మనం కొనుక్కోలేము. అంతేకదూ?"

"పోనిద్దురూ! నిత్యం పెట్టుకోవాలని ఎక్కడఉంది? ఏదో సరదాగా ఉన్నప్పుడు ఎప్పుడయినా! కొత్తలో నాకు ఆ పిచ్చి వుండేది. యిప్పుడు తగిపోయింది."

"అవును. అదే నేనూ అంటున్నాను! తగ్గక ఏమవుతుంది? మనపరిస్థితి అట్లా ఉంది. కొత్తలో కొన్నాళ్లు నేనే తెచ్చేవాణ్ణి. మరిచిపోయినప్పుడు నువ్వు అడిగేదానివి. తర్వాత నువ్వూ అడగటం తగ్గించావు. నేనూ తేవటం తప్పించాను. అంతే! నువ్వు నిజంగా కావాలని మోజుపడినా యిప్పుడు తెచ్చే పరిస్థితిలో లేను నేను. ఆ అణా దానికి పెట్టకుండా ఉంటే, పావుశేరు కూరకేనా వసుందని భ్రమ. అంతజాగ్రత్త ఉన్నా, తెలిసీ తెలియకుండా వందలకివందలు వృధాగా ఖర్చుచేస్తూనే ఉంటాం! అయినా ఆఅణాకే కక్కుర్తిపడతాం! ఇటు అనుభవించలేము, అటు దాచిపెట్టాలేము. ఛీ, వెధవబ్రతుకు!"

## పోరంకి దక్షిణామూర్తి

"పోనీలెండి. ఎందుకంత యిదవుతారు! నిత్యం ఉండేదానికి బాధపడడమెందుకు?"

"బాధకాదు సుశీలా! మనబ్రతుకుల బండారం యిది! ఒక్కటిఅడుగుతాను చెప్తావా? నీ జీవితంలో యిప్పటికి నువ్వు సుఖపడ్డది ఎన్నిఘడియలు?"

"ఘడియలో విఘడియలో, పోన్లెద్దురూ నిశ్చింతగా పడుకోండి! ఏమిటీ, మీరు గెడ్డం గీసుకుని ఎన్నాళ్ళయింది?"

ఆమాటలు వెంకట్రావుకి వినిపించలేదు.

"ఇదుగో యిలా చూడండి!"

"ఏమిటి?"

"ఈ వేళకి మీరా ఆలోచనలు మానెయ్యరూ?"

మాట్లాడలేదు వెంకట్రావు.

"ఎందుకండీ? మనస్సు పాడుచేసుకోటం తప్పు! ఈ ఆలోచనలు బాధతో నే మీరు నీరసిస్తున్నారు, ఎముకలు ఎట్లా కనిపిస్తున్నాయో చూడండి. ఆమాట కని హాయిగా నిద్రపోండి!"

"అది నా బాధ్యం కాదు సుశీలా!"

[illegible]

తల్ని మనం బయటపెట్టుకొని యింకా కుదించుకుపోవడం ఎందుకు చెప్పండి! ఏదో భగవంతుడు యిచ్చినంతలో జాగ్రత్తగా కాలక్షేపం చేద్దాం. రేపటిరోజునుగురించి విచారం వద్దు. ఎల్లాగో కళ్లుమూసుకుంటే యీ రోజు గడచిపోతుంది. అదేచాలు!"

"అది చాలదు సుశీ! మన యీ యిబ్బందులకి అంతులేదా అనిపిస్తోంది. పటుమని పాతికేళ్లు నిండలేదు. మనకిక సరదాలు తీరేదెప్పుడు? తెగించి డబ్బు ఖర్చుపెట్టి హై క్లాసు కప్పుడయినా నిన్ను సినిమాకి తీసుకుని వెళ్ళానా? ఇంట్లో బాధల్ని మరచి ఒక్క సాయంత్రమయినా సరదాగా మనం షికారుకి వెళ్ళామా? నువ్వు అడగకముందే, నీ అవసరం కనిపెట్టి ముందుగా ఒక్కచీర అయినా ముచ్చటగా నీకు కొనిపెట్టానా? ఈ జీవితంలో నువ్వు ఏం చూసుకుని తృప్తిపడుతున్నావో నాకు అర్థం కావటం లేదు సుశీలా!"

"మిమ్మల్ని! నాకింకేమీ అక్కర్లేదు. దేవుడు రక్షిస్తే మనకేం ఫరవాలేదు. ఈ రోజున డబ్బులేదని మనం ఎంత బాధపడినా ఏమీ ప్రయోజనం లేదు, అదృష్టం కలిసివస్తే దానంతట అది వస్తుంది! కేవలం డబ్బు ఉన్నా లాభంలేదు. అది అనుభవించే యోగం కావాలి! పోనీండి! యీ గొడవంతా ఎందుకు? మీరిలాంటి ఆలోచనల్తో మనస్సు పాడు చేసుకుంటున్నారు. ఇక పడుకోండి...మళ్ళీ పాపలేస్తే నిద్రపట్టదు. ఇలాంటివారు, నేను మాపూరు వెళ్ళాక ఎట్లా కాలక్షేపం చేస్తారో!"

పదిహేను రోజులుగా వెంకట్రావుకు భార్య దగ్గరనుంచి ఉత్తరం రాలేదు. ఏ దినాని కాదినం వస్తుంది, వస్తుందనే ఎదురూ

46000 కేసులకు పైగా బాగు చేయబడినవి


# ★ పునరపి జననం ★

చూస్తూ ఉన్నాడు. ఆమె వెళ్ళేముందు తాను చెప్పను కూడా చెప్పాడు, వారం రోజుల కొక ఉత్తరమైనా వ్రాయాలని! సరే నన్నదామె. ఎంత విశ్వాసం?

వెంకట్రావు భార్యను పుట్టింటికి పంపాడు. పంపి నెలదాటిపోయింది. ఆమె ఆరోగ్యంగురించే అతని కెప్పుడూ ఆందోళన. ముఖ్యంగా ప్రసూతి సమయంలో ప్రతి ఒక్కసారీ ఆమెచావు బ్రతుకులమధ్య నలిగిపోతుంది. అట్లాటి సంధ్యలు ఆమెకు రెండు గడిచినై. ఎప్పటికప్పుడు ఆశీవిపై ఆశ వదులుకోవడమూ, ఎట్లాగో గండం గడుస్తూ ఉండడమూ జరిగినది.

వెంకట్రావుకు నాలుగు రోజులనుండి ఏమీ పాలుపోవడంలేదు. ఎట్లా ఉన్నదో సుశీల? ఉత్తరం యింతకాలం ఆలస్యం కావడానికి కారణం ఏమయి ఉంటుంది? ఒక్కసారి అత్తవారింటికిపోయి చూసి వదామనుకున్నాడు. ఆఫీసరు సెలవీయాలి, డబ్బు సర్దుబాటు కావాలి! తీరా వెళ్ళాక కారణం ఏమని చెప్పాలి? ఒంటరిగా ఆమెను అప్పుడు అంతదూరం పంపి, యీనాడు తాను ఉత్తరం ఆలస్యం అయిందనే కారణంతో చూడటానికి వెళ్ళడమా?

వెళ్ళవలసిన అవసరం తప్పించిన లే పోస్టుమాన్ ఉత్తరం అందిచ్చాడు వెంకట్రావుకి. సుశీల స్వయంగానే వ్రాసిన ఉత్తరం! తాను ఆరోగ్యంగానే ఉందట. బాబూ పాపా కులాసాగా ఆడుకుంటున్నారు అంది. ఆయన యోగక్షేమం వ్రాయమంది. 'హోటల్ లో తింటున్నారా చెయ్యి కాల్చుకుంటున్నారా?

కొంత ఆందోళన తగింది వెంకట్రావుకి. ఈ మాత్రం వ్రాయడానికి యింత ఆలస్యం ఎందుకవాలో, అంతు పట్టలేదు అతనికి. అంతా మళ్లీ చదువుకున్నాడు. స్తిమితంగా తేదీ కూడా చూశాడు. పదిరోజుల క్రితం వ్రాసిన ఉత్తరం. తికమక పడ్డాడు అతను. ఎట్లా అయినదిది? వ్రాసి పోస్టు చేయించడం మరచిందా సుశీల? ఎటూ నిర్ణయించలేని వెంకట్రావుకు ఈ ఉత్తరం ఏమీ తృప్తిని యీయలేదు సరికదా ఉన్న ఆందోళనకు ఆలోచనా భారం ఒకటి కొత్తగా తెచ్చింది. మనసులో ఏదో బెంగ పుట్టి అతని ధైర్యాన్ని సడలిస్తున్నది!

ఎదురుగా బల్లమీద పేపరు కన్పిస్తున్నది. "భారతదేశంలో ప్రసూతికల్ల మరణాలు నూటికి..." పేపరుతీసి విసిరేశాడు. పండ్ల మధ్య నాలుక బిగించాడు. కనుకొలకులు నిండిన పర్యంతమయినవి. ఏమిటి తనకీ భయం? సుశీల ఏమవుతుంది?

ఏమీ కాదు. తనకు అన్యాయం జరగదు. తననుండి సుశీల వేరుకాదు!

ఏనాడు తనయింట్లో అడుగు పెట్టినదో సుశీల?

సుశీల పుట్టినిల్లు వదలి రావడమే తడవుగా, ఇంట్లో ఆడపెత్తనం లేనందువల్ల మెట్టినిలు సరిచూసుకొనే బాధ్యత అంతా ఆమెపై బడ్డది! వయసు తక్కువయినా నిదానంగానే చేసుకుని వస్తున్నది. ఆమె కాపురానికి వచ్చిన సంవత్సరమంతా వెంకట్రావు పల్లెలోనే ఉన్నాడు. పరీక్ష తప్పిపోయిన సంవత్సరం అది. అతనిగృహ జీవితం అప్పటితో ఆరంభం! అత్తింటివారినీ, భర్తనీ కూడా చక్కగా మెప్పించగలిగిన సుశీల, 'బియ్యే' పట్టంతోపాటు భర్తకుబిడను కూడా అందిచ్చినది. వెంకట్రావుకి సంతోషం కలిగింది. వెను వెంట విచారమూ కలిగింది. అప్పుడే తనకొక బిడ్డ. పిల్లలు కలగడంలో ఆశ్చర్యం ఏమిటి కాని, యిరవైయేళ్లు నిండని తనకి, అర్థ పెస అర్జనలేని తనకి—అప్పుడే పెళ్లీ, పెళ్ళామూ, పిల్లలూ! అంతా పెద్దల సంకల్పం పిన్నలంతా నిమిత్తమాత్రులు. ఆ జగన్నాటక సూత్రధారులు ఎట్లా ఆడిస్తే అట్లా ఆడాలి. తనని ఒక యింటివాణ్ణిగా చేసి, అందరూ తలొక అక్షింతగింజా విసిరి, ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు. ఒకపని చేయించడానికి వచ్చిన కారణం, తన పని తాను చేసుకొని వెళ్ళిపోతుంది. కారణమూ, కార్యమూ రెండూ అదృశ్యమైపోగా, కార్యకారణ సంబంధ జనిత ముక్తఫలము చిరకాలంగా అట్లా నిలి పోతుంది. మనుములు, మునిమనుములనూ ఎ... వాటిలోనే తాను ప్రతిఫలిస్తూ ఉంటుంది ఎక్కడికక్కడే అమరుస్తుంది, మానవు... నిత్యనిగళబంధనం!

ఏమిటో యీ జీవితం?

తన దగ్గరనుంచి వెంటనే ఉత్తరం రాక... పోతే భర్త బాధపడతాడని సుశీలకి తెలియక... ఇలాంటి గడుసమయాల్లో ఆమెకు కూడా... ఎంతగానో భయం కలుగుతుంది. ఎప్పు... కప్పుడే ఆగండం గడచి భర్తముఖం చూ... గలుగుతుందా, సావిత్రీ శంకరమూ తల్లి... వాళ్లు కారు కదా? అనే ఆలోచనలో... ఆమె మనసులో బెంగ కలిగి, ... బరువుతో దిగిపోతుంది!

సుశీల మనసుతో పెనవేసికొని విడి... ముడిగా ఉన్న అతని హృదయం యీ... ఎందుకో అపశ్రుతి పలుకుతున్నది. ఏ... దీనికి కారణం? ఎందుకీ బాధ? ... ఆపదలనూ తొలగించి రక్షించగలిగ భగ... డుండగా మన చేతుల్లో ఏమున్నది? ... తెలిసి కూడా మనుషులు ఆరాట... మానరు. అంతా విచిత్రం!

* * *

"సుశీలా?"

"ఏమండీ? ఏమిటలా చూస్తున్నా..."

"మీ వదినె పోయిందట!"


"ఏమిటీ? ఎప్పుడు? ఎవరిచ్చారు... గ్రాం?"

"మీ అన్నయ్య."

"ఎంతపని జరిగింది!"

కొకటి వేళ్ళతో పెకలించినట్లు ... పోయింది సుశీల. కళ్ళలో నీళ్ళు తిరి... పెదిమలు కంపించాయి. వాటిని ... బాధను లోనికి మింగుకుంటున్నది.

"బండి ఎన్ని గంటలికివుందో వా... వస్తాను. సరాసరి అక్కడికే వెళదాం..." జోడు వేసుకొని, త్వరగా బయటికి పోయాడు వెంకట్రావు.

## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్యనుగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమూరము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేమయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

వదిన మరణం సుశీల మనస్సుకి ఎంతో బాధ కలిగించింది. ఇప్పటికీ—మొన్న మొన్ననే ఆమె కాపురానికి వచ్చినట్టూ, సౌభాగ్య సావిత్రిలా ఇంటికి కలకలలాడించినటూ, యింట్లో అందరికీ ఆప్యాయత కలిగించి అందరి అభిమానమూ పంచుకొన్నట్లూ—వదిన! ఆమె పాదాలు యింకా ఆ యింట్లో నడుస్తున్నట్లుగానే కనిపిస్తున్నది!

అన్నయ్యకిది పెద్దదెబ్బ! ఏరికోరి చేసుకున్నందుకు పటుమని పదేళ్ళయినా కాపురం చేసే అదృష్టం కలుగలేదు. మొదటి కాన్పుకు యింతఘోరం జరిగింది.

అమ్మ మాటల సందర్భంలో అన్నది, లోగడ—"ఈ లక్షణం వాళ్ళ వంశంలోనూ ఉందిటమ్మా! దేవుడు చల్లగా కాపాడు విన్నా వదినకూడా నీలాగే తేలికవపడితే చాలు! అమావాస్య వెళ్లాక వచ్చి తీసుకుని వెళతామన్నారు."

"బండిరావడానికింకా రెండు గంటలు పట్టుతుంది. లేచి హోల్డాలు సర్దు సుశీలా!" అన్నాడు వెంకట్రావు తిరిగివచ్చి.

సుశీల కదలినది. చీర చెరగుతో కన్నులు ఒత్తుకున్నది. "ఏమిటో, కొందరి అదృష్టం అంతే! మూడునాళ్ళతోనే ముచ్చట తీరిపోతుంది."

"అవును. నిజంగా మా అన్నయ్యని పట్టుకోవడం చాలాకష్టం యిప్పుడు! ఏం అఘాయిత్యం చేస్తాడో!"

"ఒకరిమీద ఎప్పుడూ అభిమానం పెంచుకోకూడదు అనిపిస్తుంది. తరవాత వచ్చే బాధని ఓర్చుకునే బలం మనకి ఉండదు!"

"మనిషయి పుట్టాక యిదేమీ తప్పదు సుశీలా! ఇష్టమయిన వస్తువుని త్రోసివేయాలేము. నచ్చనిదానిని మెచ్చుకోనూలేము. ఇష్టమయినదాన్ని వదలలేకా, కష్టమయినదాన్ని ఓర్చుకోలేకా నానా యాతనా పడుతూ ఉంటాము. నీచేతిలో ఒక పచ్చటి పండు పెడతాననుకో! అది రుచిచూడకుండా వదలగలవా? ఉండలేవు. కాని అది నీ నోటిదగ్గరికి వచ్చేలోపునే చేతినుండి జారిపడి, చితికి చెల్లాచెదరు అయిపోతుంది. అప్పుడు బాధపడకుండా ఉండగలవా? అప్పుడు అదీ సాధ్యంకాదు. యిప్పుడు యిదీ సాధ్యంకాదు! మనకేకాదు మనుషులందరికీ అంతే!"

"ఆబాధ లేకుండానే చూసుకోవాలి!" అన్నది సుశీల.

"అసంభవం! అలా ఉండగలిగితే యింకేం కావాలి? మనం యీ సిటీలో ఒకరికోసం ఒకరం, యీ మనుషులమందలో, యిలాంటి కోకటి గుయ్యారాలాంటి యిళ్ళలో బ్రతకవలసిన అవసరం ఉండదు. నీకూ, నాకూ అసలు యీ సంబంధమే ఉండదు. నువ్వు ఎవరివో సుశీలవీ, నేను ఎవరో వెంకట్రావునీ! ఇలా ఉగ్గబట్టుకుని బాధలు అనుభవిస్తూ ఉండటమూ, పట్టలేనప్పుడు వెళ్ళగక్కుకుని ఆవేశపడుతూ ఉండడమూ అప్పుడు మన యిద్దరికీ కలిగేదికాదు. కనుకనే మనం యిలా ఉన్నాం! నువ్వు అనే స్థితికి రావడానికి మనుష్యుల మనసులు పరిపక్వం కాలేదు సుశీలా!"

"మనం అయితే ఎలాగో సమాధాన పరచుకొని సరిపెట్టుకోగలం. కొన్నాళ్ళు బాధపడగా గుండె కరడుకడుతుంది! కాని అన్నయ్య ఓర్చుకోలేడు. వాడి జీవితంలో చాలా ప్రమాదమయిన దెబ్బతగిలింది. దీనికి తట్టుకోలేడు!" కండ్ల వెంట బొటబొటా నీరుపడుతున్నది, ఆమెచూపు ఆడ్డిపోయింది. ఊయలలో పాప యేడుపు వినిపించింది. మెల్లిగా కొంగుతో కళ్ళు ఒత్తుకున్నది.

"బాధపడి ప్రయోజనం లేదు సుశీలా! పాప లేచినట్లుంది చూడు. పోయేవాళ్ళతో ప్రపంచం పోదు. మన పరామర్శలూ, మన పనులూ మనకి తప్పవు. లే! బండికి టైము కావస్తున్నది."

సుశీలా, వెంకట్రావూ చేరుకొనే వరకూ చాల ఆలస్యమయింది. మగవాళ్ళు అందరూ చెల్లాచెదరుగా వీధి అరుగులమీద దిగాలుపడి కూర్చున్నారు. వాళ్ళని చూడటంతోనే సుశీలకి దుఃఖం పొర్లుకొని వచ్చింది. వెంకట్రావు గుమ్మందాటి అడుగు లోపల పెటలేక పోయాడు. సుశీల సావిట్లోనే దభీకిల బడిపోయింది. అంతకుముందు ఒక్కరికీ నోట మాటరాలేదు, సుశీలని చూసి వాళ్ళూ గొల్లుమన్నారు.

చిన్నపిల్లలా యేడ్చినది సుశీల. వదినకోసం వేసిన మంచంమీద ఒక్క చంటిగుడ్డు మాత్రమే ఉంది. ప్రక్కన మాతృస్థానంలో శూన్యం! ఇంతకు ముందెప్పుడూ చూడనిదీ, తాను ఊహించనిదీ, ఊహించలేనిదీ దుర్ఘటన సంభవించింది. ఈ రక్తపుగడ్డకోసమా వదిన ప్రాణాలు బలియిచ్చినది?

అప్పటికే దహన సంస్కారాదులు అయిపోయినయ్. ఆఖరిసారిగా నయినా వదిన ముఖం చూసి-- ఎప్పుడూ ఆప్యాయంగా నవ్వుతూ పలకరించే వదిన ముఖం చూసి, తనబాధ తీర్చుకుందా మనుకున్నదామె. ఆ అదృష్టం కలగలేదు!

అన్నబాధ చూడలేకపోయినది సుశీల. ఇదరిలో ఎవ్వరినోటివెంటా మాటరాలేదు. వారికన్నీటిలోనే అతడు మృత్తికాస్నానాలు చేశాడు!



ఆరోజు సాయంత్రం, వెంకట్రావు వీధి అరుగుమీద కూర్చున్నాడు. ఇంకా దీపాలు వెలిగించే వేళ కాలేదు. సూర్యం వచ్చి ఎదురుగా నిల్చున్నాడు.

"బావా, అల్లా బయటికి పోదాంరా!" అన్నాడు. వెంకట్రావులేచి అతనికూడా వెళ్లాడు. ఇద్దరూ ఊరుదాటి బయటికి వచ్చారు. దారిలో యిద్దరూ మౌనంగానే ఉన్నారు. ఏమి మాట్లాడాలో కూడా తెలియదు వెంకట్రావుకి. "ఏం మాట్లాడతాడు" మనసులోపడే మథనంతా వెలికి రప్పించి తాను భరించగలడా? లేని పెద్దరికం తెచ్చుకుని తానేవో అనునయవాక్యాలు పలికినా ఇప్పుడు ఉపయోగం లేదు. బీటలు వడిన హృదయాన్ని అతికించి మాన్పగలిగిన మాటలు అతనికిరావు. అది అతనిలోపమే నేమో!

ఊరుదాటి యిద్దరూ చాలా దూరమే వచ్చారు. అప్పుడప్పుడు సూర్యంముఖంలోకి పరీక్షిస్తూనే వచ్చాడు వెంకట్రావు. కాని అతనికి అందులో ఏమీ కనిపించలేదు. నిజంగా సూర్యానికి తాను అనుకున్నంత పెద దెబ్బతగలలేదేమో!

"ఇదుగో, యీ వైపు చూడుబావా! ఇదే యీ ఊరికి శ్మశానం. కుడివైపున ఉన్న బూడిదగుట్ట ఉందే, అదే కాంత ఉన్న చోటు! ఏమిటి, ఇంకా నిప్పు ఆరనట్టు ఉంది? సన్నగా పొగవస్తోందికదూ! రా బావా, దగ్గరకెళ్ళి చూద్దాం!".

(45-పేజీ చూడండి)



పెప్స్
గొంతు
మరియు
గుండె
బిళ్లలను
మీరు
సేవించేయెడల
మీ దగ్గు త్వరితంగాపోవును
ఒక పెప్స్‌ను చప్పరించి, నొప్పిని పోగొట్టుచూ గొంతు నొప్పి, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబును కలిగించే క్రిములను చంపునట్టి చర్యను జరిపే అందలి శమనకర ఆవిరులను ఆస్వాదించండి. పెప్స్ తక్షణ శమనమును శీఘ్రనివారణను గలిగించును.

ఇందులో హానికర ఔషధుల లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
పి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-54 TEL
సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ,
88, నైనప్ప నాయకన్ వీధి, మద్రాసు-1

# ★ పునరపి జననం ★

(23-వ పేజీ తరువాయి)

వెంకట్రావు చాల జాలిగా చూశాడు సూర్యంముఖంలోకి.

"రా బావా! కాంతని చూద్దువుగాని. ఏం భయమేస్తోందా?

"భయమేమిటి కాని, చూసి ఏం లాభం సూర్యం?"

"కాంతిని నువ్వు చూడవా?"

"కాంత ఇక్కడలేదు సూర్యం! నీ మనస్సులో ఉంది. ఇది వట్టిబూడిద! మనకాళ్ళకిందఉన్న బూడిద ఎట్లాంటిదో అదికూడా అంతే! ఈ వాడు నువ్వు అక్కడ కాంతని చూస్తున్నావు. కొంతకాలం తరవాత అదేచోట యీ వెంకట్రావూ, సూర్యమూ వాళ్ళ ఆప్తులకి యిలాగే కనిపిస్తారు. చచ్చిపోయాకే కాదు, బతికుండగాకూడా యీ శరీరాలు బూడిదే! ఒక కుప్పని వెంకట్రావనీ, మరొక కుప్పని సూర్యమనీ పిలుస్తున్నారు. అంతే లేదా!"

"దీన్నే శ్మశాన వైరాగ్యం అంటారు బావా!" అన్నాడు సూర్యం, సూటిగా వెంకట్రావు కళ్ళలోకి చూసి.

జవాబుదగ్గరలేక తికమకపడ్డాడు వెంకట్రావు.

"నువ్వన్నదీ నిజమే బావా! మనశరీరాలు కూడా యిలా బూడిద అయేవే! ఇప్పుడున్న ఆకాశమూ రంగుల బూడిదే! 'రెయిన్‌బో' ఎప్పుడయినా చూశావా, తేమగా ఉండే గాలి కణాలు రంగులు వేసుకోవడంవల్లనే మనకి చాలా అందంగా కనిపిస్తుంది. కాని ఎంతసేపు నిలబడుతుందది? కాలంవ్యవధిలో అన్నీ యిలా అయిపోయేవేగా! కాని యీ మధ్యకాలంలో మనిషికి ఎన్నో అనుభవాలు కలుగుతాయి. ఆఅనుభవాల్లో ఉద్రేకాలకీ, ఉత్సాహాలకీ, బాధలకీ, అవమానాలకీ తట్టుకోలేక మనిషి మథనపడిపోతూ ఉంటాడు. ఒకరికోసం మరొకరు బాధపడటం, జీవితంలో ఏవస్తువో అయిపోయినవ్యక్తి తాలూకు 'ఇక్ ప్రెషన్స్' ని మల్లించలేకపోవడమూ లేకుండా ఉంటే, ప్రపంచంలో మనిషి యింకో పదికాలాలపాటు వెనకటిలా బ్రతకడానికి తగిన అవకాశం ఉంటుందేమో కదూ?"

చీకటిలో నవ్వాడు వెంకట్రావు. ఎదురుగా కాంతని తగులబెట్టినవైపునుంచి చిన్న మంట యిటూ అటూ కదులుతున్నట్లు కన్పించింది. ముఖం ప్రక్కకి త్రిప్పగా సూర్యంకూడా అది చూశాడు.

"చూడుబావా! కాంత యింకా చల్లారలేదు. పోయి చూసివస్తా. నువ్విక్కడే ఉండు!"

"సూర్యం! అక్కడికి వెళ్ళద్దు. చీకటి పడిపోయింది. యింటికి పోదాంరా!"

"ఏం అది కొరివి దెయ్యం అనుకుంటున్నావా? హహ్హహ్హ! నువ్వింత పిరికివాడవనుకోలేదు?" అంటూనే పరిగెత్తాడు సూర్యం. వెనక వెంకట్రావూ నడిచాడు.

కాంతని తగులబెట్టిన బూడిదగుట్ట దగ్గరకి వెళ్లాడు సూర్యం. అక్కడ మంట ఏమీ కన్పించలేదు. అసలుం పొగకూడా లేదు. చేతిలో పట్టుకుని చూశాడు. వేడికూడా లేదు!

"మనం వస్తున్నామని పారిపోయింది చూశావా?"

"ఇక్కడ వేడే లేనిదే మంట ఎట్లా వస్తుంది సూర్యం? నీ కళ్ళకి అది యిందాకా అలా కన్పించిందం తే! నిప్పూ లేదు, మంటా లేదు, పదు యింటికి పోదాం."

"పొద్దున్న మేము వచ్చినప్పుడు లేదు, ఆ రెండవగుట్ట. పూర్తిగా కాలనట్టు ఉందే! ఎవరో పాపం అభాగ్యుడు! అతని భార్య యేడ్చి యేడ్చి గుండెలు బ్రద్దలు కొట్టుకుని ఉంటుంది. ఒక మనిషికోసం మరో మనిషి అలా చస్తూ ఉంటే ప్రపంచం ఏమవుతుంది బావా?"

"అలా చావరు సూర్యం! ఒక వ్యక్తి పోవడంతోటే, ఆ బాధని భరించలేక, ఆ వ్యక్తి తాలూకు భార్యా, బిడ్డలూ ఆ క్షణంలో ప్రాణాలు తీసుకునేటంత పరిస్థితికి వచ్చినట్లు కనిపిస్తారు కాని, ఆ సంఘటన పాత బడటంతోటే మనస్సుని సమాధాన పరచుకొని, ఎవరి పనికి వాళ్ళు పోతారు."

"అయితే ఆప్తులన్న వారిలో ఏ ఒక్కరికీ కూడా ఆ చనిపోయిన వ్యక్తిమీద నిజమైన ప్రేమ లేదంటావా?"

"లేకేం? ఉంది కనుకనే ఆ మాత్రమయినా బాధపడుతున్నారు!"

"నీ జవాబులు నాకు నచ్చలేదు. కాంత పోతే పోయిందని, ఒక్క అరగంట తృప్తిగా యేడ్చి ఊరుకోమంటావు! అంతేనా?"




మీరు స్టేన్స్ ఎరుపు లేబిలు కాఫీ వాడితే అది తాజా రుచి, వాసన ఇస్తుంది. ఎందువల్లననగా, అవి గాలి చొరని డబ్బాలలో మీకు లభిస్తుంది.

Stanes

స్టేన్స్ ఎరుపు లేబిలు
శుద్ధమైన కాఫీకి చిహ్నం

½ పా, 1 పా, 3 పా.ల డబ్బాలలో లభించును

దీ యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు. దక్షిణ ఇండియా.

THE PICK OF THE SOUTH

ఏజెంట్లు: ఖమ్మంమెట్టు, మెసర్సు రాధాకృష్ణ జనరల్ స్టోర్స్, జనరల్ మర్చంట్సు, కసబాగోడ్, ఖమ్మంమెట్టు. కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్లు మెసర్సు కొత్తగూడెం కాలరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కొత్తగూడెం.

TS/274

"అంతే! అంతకంటే నువ్వు చెయ్యగలిగిందేమీ లేదు. చనిపోయిన వ్యక్తిమీద ఉండే అభిమానాన్ని యింకొక వ్యక్తిమీద మళ్లించుకొని, ఆ ప్రేమలో వెనకటి అనుభవాల్ని జ్ఞాపకం చేసుకొని తృప్తిపొందడమే మనం చెయ్యవలసినపని. ఒకవస్తువు జారిపోతే మరొక వస్తువులో నువ్వు సంతృప్తి కలిగించుకోవాలి, లేకపోతే జీవితం చాలా దుర్భరమవుతుంది సూర్యం!"

"నువ్వు చెప్పేది నాకు అర్థం కావటం లేదు."

"కాంతమీద నీకు ఉండే ప్రేమని ఆ చంటిబిడ్డమీద మళ్లించుకో! ఆమె ముఖంలో కాంతి పాపాయి కళ్లల్లో చూసుకో. నీ గుండెలమీద పడుకో బెట్టుకుని హాయిగా నిద్రపుచ్చు! ఆ పాప చూపులోను, మాటలోను, నడకలోనూ తల్లి జ్ఞాపకం వస్తుంది. అదొక పాత అనుభవంలా చూసి నవ్వుకో! ఆ పాపలోనే నువ్వు కాంతని చూసుకో!"

ఉన్నపాటున చలికిలపడిపోయాడు సూర్యం. ఆ బూడిద చేతుల్లోకి తీసుకున్నాడు. కన్నీటితో బూడిద తడుస్తున్నది.

ఆ బూడిదలో అతని కళ్లముందు ప్రపంచం అంతా తిరుగుతున్నది. ప్రపంచంలో ప్రతివస్తువూ బూడిదే అయిపోయి పైకి లేస్తున్నది.

ప్రసవవేదనపడే యిల్లాలి ఆర్తనాదమూ, డాక్టరు చేతుల్లో వాడిగా కోసిన శస్త్రజాలమూ, క్రొత్త ప్రపంచపు విషవాయువుల్లో ఉక్కిరిబిక్కిరి అయిన పసికందు గొంతులో అపస్వరమూ, తెల్లటి 'నర్సు' చేతిలో కనులు విప్పలేని చంటిబిడ్డ మృతకళేబరమూ!

పెళ్లిళ్లూ, భారసాలలూ, ఒకటో తారీకు వారం రోజులవరకూ కనిపించని ఉద్యోగస్తుల యింటిఖర్చులూ, ఏడంతస్తులమేడలో ఆఖరిగదిలో చీకటి శవాలూ!

సముద్రంప్రక్కన పడికార్లూ, ఉరిత్రాళ్లు తిరిగిన వంపుల్లో యేసుక్రీస్తూ!

అన్నీ ఎన్నో తిరిగిపోతున్నాయి, అగ్నిజ్వాలకు ఆహుతవుతున్నాయి!

సూర్యుడూ, చంద్రుడూ చాలా దీనంగా కనిపించారు. గ్రహాలన్నీ గాడితప్పి ఒకదానినొకటి ఢీకొంటున్నాయి. ఆ సంఘర్షణలో నుసీ భస్మమయిపోతున్నాయి. దీర్ఘజీవి మరణవేదనలా భూగోళం ఆరాటపడుతున్నది. ఫ్యాక్టరీలు, గుమాస్తాలూ, ప్లెజర్ కార్లూ అన్నీ బల్లుల్లా, నల్లుల్లా మాడిపోతున్నాయి. ఈ సముద్రాలూ, కొండలూ, పంటపొలాలూ, గాలిమేడలూ అన్నీ ఎన్నో భూగర్భంలో అణిగిపోయాయి. పదిమంది సూర్యులవేడీ, కోటికోట్ల నక్షత్రాల వెలుగులూ పైకి లేస్తున్నాయి!

"వెంకట్రావు సూర్యంభుజంమీద చెయ్యి వేశాడు. సూర్యం లేవలేదు. "నువ్వుయిట్లా బేజారు కావడం బాగాలేదు సూర్యం! ఈ చీకటిలో శ్మశానాల్లో ఏమిటి మనం! రా యింటికిపోదాం. నువ్వే యిట్లా యిదయితే ఆమెను కన్నవాళ్ళు ఎట్లా భరించగలరు! మొగవాడివి ధైర్యం తెచ్చుకోవాలి," "అంటూ వెంకట్రావు సూర్యాన్ని అక్కడనుండి కదిపాడు.

"ఇద్దరూ ఊరివైపు నడుస్తున్నారు. వాళ్ల వెనకాల గుడ్లగూబలు అరుస్తున్నయి. చెట్లమీద ఉన్న గద్దలు రెక్కలు టపటపలాడించాయి. ఏమూలనుంచో ఒక నక్క వెర్రిగా అరిచింది. ఒక పిచ్చికుక్క వాళ్ల కాళ్ళకి అడ్డపడి, బెదిరి పారిపోయింది. వెంకట్రావు మళ్ళీ ఒక్కసారి వెనక్కి తిరిగి చూశాడు. మళ్లీ మంటయేదో యిటూఅటూ పరిగెడుతున్నట్టు దూరానికి కన్పించింది. సూర్యం చేయిపట్టుకొని గబగబా ముందుకు సాగిపోయాడు.

ఒకరికోసం మరొకరు బాధపడే స్వభావం లేకపోతే మనుషులకి యీ, ఆవేశాలూ, అభిమానాలూ, త్యాగాలూ, భయాలూ, నిట్టూర్పులూ, క్రోధాలూ, అసూయలూ ఏవీ అనుభవంలోకి వచ్చేవి కావు. కంటికి ఎదరగా కనిపించే వస్తువుమీద, అలవాటయి కలిసిపోయిన మనుషులమీద ఏతుకాన మనిషికి అభిమానం పుట్టుకుందో చెప్పలేము. కాని, ఆ వస్తువుల మంచిచెడ్డలూ, ఆ వ్యక్తుల కష్టసుఖాలూ అతని హృదయంమీద నిత్యం ప్రతిఫలిస్తూనే ఉంటాయి. ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి, ఫలానా వ్యక్తిగారాయనమీద నీకుఅంతఅభిమానం యెందుకు! అంటే ఏమి చెప్పతాం? అతని ప్రభావం నీమీద యెందుకు పనిచేసింది అని అడిగితే జవాబు ఏమి దొరుకుతుంది! యిమ్మా, మొహమూ తెలియని ఒక పిల్లను తలిదండ్రులు తనకోసం యింటికితెచ్చి అప్పచెపితే - రూపాలు! 'సానుభూతి' కన్న. సాధారణ యువతీ యువకుల పరస్పరాకర్షణవల్ల కలిగిన 'యిష్టత కన్న', ఆమెకు ఏ కష్టం వచ్చినా తాను ఉండగా పరవా లేదనీ, ఆమెకు, తనవల్ల జనించిన బిడ్డలకోసం ప్రాణాల్నయినా లెక్కచేయడనీ, జీవితంలో సుఖాలన్నిటిలోనూ ఆమెకు భాగం పంచాలనీ, యిద్దరూ ఒక్కటేననీ-అతని హృదయంలోకలిగే ప్రేమాతిశయాలు, ఒకర్ని ఒకరు విడిచిఉండడమంటే బాధపడుతూ ఉండడాలు, యివన్నీ మానవస్వభావంలో ఎందుకు కనిపిస్తాయి!

పోయినవాళ్ళకోసం ఉన్నవాళ్లు పోరు! ఉన్నవాళ్ళకు బ్రతుకవలసిన అవసరం చాలా ఉంది. వచ్చిన దుఃఖంకూడా గుండెలో రగిలే బాధవేడికి యిగిరిపోతుంది. ఎవరి యిళ్లకు వారు చేరుకోవాలి!

రాధాకృష్ణుల పటానికి ఎదురుగా సుశీ అన్నయ్యా, వదినె కలిసితీయించుకున్న ఫోటో ఉన్నది. వెంకట్రావు దగరకి వెళ్ళి చూశాడు. రెప్పవాల్చక పదినిమిషాలు అటానే చూశాడు. ఆ యిద్దరి బాంధవ్యమూ అప్పుడే నిన్నటి సంఘటన అయిపోయింది.

సుశీల అన్నతో పుట్టింటికి వెళ్లినది. వెంకట్రావు హాజరుపట్టీలో సంతకం పెట్టాడు.

* * *

దూరంగా ఎక్కడో గడియారం గంటలు కొట్టింది. ఎన్ని వినిపించాయో వెంకట్రావుకి తెలియదు.

జీవితంలో యీ సుఖాలూ, ఉత్సాహాలూ లేకపోతేనేం! దరిద్రాలూ, బాధలూ, అపందర్భాలూ, ఆరాటాలూ ఎందుకుండాలి!

మనిషి—తన బ్రతుకు చూసుకుని తానే అసహ్యించుకుంటున్న మనిషి!—మనమల్నీ మునిమనమల్నీ యింతి వాళ్ళని తనలాగే 'మనుషులంత' హీనుల్ని చేస్తున్నందుకు సిగ్గు లేదూ! మళ్ళీ వాళ్ళకికూడా పెళ్ళిళ్ళూ, పిల్లలూ, ఉద్యోగాలూ! ఎందుకో యీ గొడవ అంతా!

వీధిలో తలుపుతప్పుడు వెంకట్రావుకి వినిపించలేదు.

"వెంకట్రావుగారూ!"

బరువుగా లేచి తలుపుతీశాడు వెంకట్రావు. పోస్టుమాన్!

"చి॥ సౌ॥ సుశీల దశమీశుక్రవారంనాడు ప్రసవమైనది. మగపిల్లవాడు కలిగినాడు. మాతాశిశువులు కులాసాగా ఉన్నారు. ఈ రోజునే పథ్యం పెట్టినాము. ఇంకా హాస్పిటల్ లోనే ఉన్నది. పదకొండవ రోజుకి నువ్వు తప్పకుండా రావాలి!—సూర్యం."

★




కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట. మద్రాసు-14
ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్‌జనరల్‌స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.